[illegible]
[illegible]
[illegible]

. [illegible]
[illegible]
[illegible]
[illegible]

. ... [illegible]
[illegible]
[illegible]
[illegible]

క. పగఁబాయుమి దగుతాలిమి
మగవాఁడును నాఁడువాఁడు మము నెన్నంగా
నగుబాటుగఁ జేడఁ బాపితి
నగవా నిగవారిఁ దూఁక నైనము, నీకున్.

క. ....

వనితామణి విరహానల్ల వారింపను నీ
యానుపులు లేక వ్యథఁ జెం
భువి నిదపద్మములఁ బ్రాపువుచ్చు మనుండెన్.

క. పట్టి యుపేక్ష సేన వర్తింపు
చట్టికముల సబలనాఁదఁ బెనఁచి మదిక్
బట్టిగఁ దాఁచినఁ బట్టి
కట్టొటమి యుల్లసిల్లి బెలికి నను మాన్.

వ. ఉన్నయుపిన నమ్మగ్రాహ మాయాలు ... మును పెగు సుకీ
లంగమును దాను సన్నపు సేన విజావాద్యంపైన
విద్యావినికవ కేళి సమృద్ధించిన నన్న్యా
వాస్యంబు నలసం గనుంగొని యిట్లనియె.

క. ఇదియేమి నేఁడు మహ్యాం
వదనాబ్జము వాంపుచున్నది నవాపి సమర్

హృదయాబ్జము విన్నవోవుచు
నెదవడియున్నాఁడ వింత యేటికి ననినన్.

క. తలిదండ్రులు నిను నేమేఁ
బలికిరో పురిజనులు......మెడఁ
గలిగెనో నీరసమేనియు
నాపుష్పసుగంధి నేమమైయున్నదియో?

క. కనుఁగొనము మూఁడునాలుగు
దినములనుండియును జరుగఁదీఱదొ నేఁడే
పని యేమేనియుఁ గలిగెనో
వనిత న్నినుఁగూడి చదువవలదన్నదియో?

క. గుణవంతుఁడ వన్నింటను
గణనకు నెక్కితివి చూడ కలితుఁడవు సుధీ
.....................భూ
షణుఁడవు మన్మహత్కీర్తినిధివి నను నే యనినన్.

క. ఏ నేరము నెవ్వరిమీఁదఁ
గానము గురునాథ, నీదు కారుణ్యముచే
నీ నిఖిలము ననుకూలము
మానెలఁతుకయందుఁగాన మాపత్పతియందున్.

వ. అని మలహాణుఁడు సుశీలు మొగంబుఁ జూచిసు
సతం డిట్లనియె:

చ. మలహాణ పుష్పగంధులు క్ర
మంబునఁ గూడి చరింప భూ జనుల్
కలయవి లేనివిఁ బలుకఁ
గా విని యందఱుఁ జాఱ దూఱ యా
వెలఁదుకతల్లి యల్గి యిలు
వెళ్లఁగనీయక యొక్కవైశ్యునిఁ
గలిగినవానిఁ గూడుకొని
కన్నెఱికంబున కుంచె నచ్చెలిన్.

క. అది కారణముగ మలహాణు
హృదయము విహ్వాలతఁ జెందియిట్లయ్యెనసఁ
మదిఁ గంద పల్కె నాయుః
ముదితెలుగారోటు దుఃఖమూలపులనుచున్.

సీ. పణ్యాంగనారతిఁ బాయకుండుటఁ జేసి
మధుపానగోష్ఠికి మనసుపెట్టు
మధుపానసుఖముచే మరగి మాంసమునకై
వేఁటపైఁ జిత్తంబు విడియఁజేయు

వేటపైఁ జిత్తంబు విడయు ధూర్తులఁ గోరి
నర్థాశ జూదంబు లాడఁ జొచ్చు
ననిశంబు జూదంబు లాడుచుఁ దనయిచ్ఛఁ
దోడ్తోన చేయును దుర్వ్యయంబు
దుర్వ్యయుండయి ధనసంపదొసరఁ బలుకు
పలికి యంతటఁ బరదారలకుఁ జొచ్చుఁ
గాన వ్యసనంబులకు నాదికారణంబు
తలఁచి చూడంగ నారీకాంతారతంబు.

*   *   *   *   *

క. నడవఁగవలెఁ దగునడవడిఁ
దడయక సంసారియైనఁ; దానటుగాకేఁ
బడిసెట్లన కూడఁగవలెఁ
నడగానక వేశ్యలింట్లఁ గడతేరుటకున్.

*   *   *   *   *

క. సురపతియును జందురుఁడును
బరకాంతలఁగోరి కాదె పనిచెడి దోషా
కరులై యపకీర్తులఁ బడి
వరుసలుచెడి రందు రెల్లవారలు నవ్వన్

ఉ. [illegible] హానియున్,
[illegible] హానియున్
పరమవివేకహానియును
[illegible] హానియున్ [illegible] హానియున్
[illegible] హానియును,
[illegible]
[illegible]
[illegible] కేంద్రియున్.

క. పరనారీసంగమును
[illegible]
[illegible]
[illegible].

క. [illegible] వారికి
[illegible] శ్రీ [illegible]
[illegible]
[illegible].

వ. మునివరులైన [illegible]
[illegible]

మునుఁగును పాతకంబులను
 ముట్టినమాత్రన పోవుఁ బుణ్యముల్
జనవడి దానిమూర్ఖ నయిఁ
 బాటిన నాయువణంగు దానికా
గాసిఁగ నోకింకదాఁకినను
 గాంచును జెట్ట సురేంద్రుఁ డేనియున్.

క. ఎన్ని వ్రతంబులు సల్పిన
నెన్నియుపాసంబు లున్న నిలఁ దీర్థంబుల్
మెన్నో నాడినఁ గాని
కన్నను దోషంబు విడువఁ గలలో నైనన్.

క. తోషింప నిజకుటుంబముఁ
బోషించుచు నతిథిపూజఁ బూన్చుచు గరుణా
న్వేషుండగు పుణ్యంబున
కీనన్మాత్రంబు సరియె యెన్నేఁ గ్రతువుల్.

క. కులసతి శిశువులుఁ దానుఁ
దల మొలకును లేక నలిగి దైన్యపడంగాఁ
దలఁపక యుండిన దోషము
కుంభకోటులు నరకమునను గోని మునిఁగించున్.

క. తాఁబొందవలయున్న సౌఖ్యం
బేదంబును లేదు వంచనే దుఃఖంబౌ
కావున నన్యస్త్రీరతి
యీ వసుమతిఁ బాపదందు రెఱిఁగిన జాణల్.

గీ. పగటను వాసదనములఁ బర్వతిథుల
సంధ్యలను గాదు రతిసల్ప సజ్జనులగు
బాయు నాయువు గడుశోభ తగ్గు మొగము
దగదు సరసక దుష్టసంగతిజనులకు.

క. అతిసురతము రోగప్రద
మతిమోహము సకలహానియగు నెఱిఁగింకన్
కతిపయదినములు నరునికి
సతికష్టముఁ జేయుసంగ మాయు గ్లానుల్.

మ. అనునయమొంబున భద్రవస్త్రి కూర్చిమోడి పా
టలాడుచు, విటవిదూషకప్రేష్యనాగరకాదు
లుఁ జనుదెంచినఁ గూర్చుండుమని విద్యానిధి
పాంచాలుఁ జూచి మదనశాస్త్రంబులు విశా
రెఱుంగనివిలేవు; స్త్రీపురుషులకు బాల్యంబుతోడా

గాను, పరగ గానుకూలవిజ్ఞయములను నె
ఱింగింపుమని నన్ను ప్రార్థించెను.

సీ. మొదలగు గ్రంథాంతములు దర్శనములను
జాతిభేదములు సత్త్వములను
ప్రసన్నయోగములు సంకేతవిశేషమాత్రంగ
పతియుగాలను యోగక్రమములను
నిత్యానిత్యములను యోగ్యప్రమాణములు
పాపపుణ్యములనుగలయు ...
పెంపులు సనాతన హేతువుల్ పరిరంభ
ణములు లక్ష్యార్థవాక్యములను
మననసంయోగమును యంత్ర మంత్రతంత్ర
విధులు సశాస్త్రక్రియల్ పెరుగుతెలంగ
కలసినేనియు సారము నిలుపు టెరిఁగ
వారిజాక్షులు దివ్య నెవ్వరికి వశము?

వ. అయినను నేనెఱింగినయంతఁగా విన్నవించెద
నాకర్ణింపుము.

సీ. తనువుపూర్ణమును మనసుచాంచల్యము
తెలివి నెఱుఁగుటయుఁ బుద్ధికి సమరు

సంకుచద్వంద్వంబు కనకాంగకములును
శ్లథమగు రతియు హస్తినికి సమగు
ఇక్షుగుబ్బచన్నులు నిలువెడకనును
గిసుకయు నరయు శంఖినికిఁ దొరయు
నరసంపుఁ గేశలు చతురసంభాషణాల్
వ్రపూవర్తనములు పద్మినికిఁ మఱియు
మధుప్రవాసనయును గరిమదము సొంపు
నింపుగ గంధంబు వికసితపద్మంపుఁదావి
వలచు వలరసమగు వ్యాపునతోడ
నప్పు కామకళావేదు లఖిలసుంద్ర!

సీ. కన్నులు ద్రిప్పుచు సన్నలు సవరింగ
హావపుఁ జూపుచును భ్రూయుగంబు దనుగు
సదరియుం పెలుఁగక యవి మంతేనిచ్చి
కోసయిచ్చు నేవుడు కర్తకుండు దనుగు
మందు మంత్రములు మాయలు పచరించి
ఘాసించి కూడిమాసాపు దిరుగు
మనసులు గరఁగించి మర్మజ్ఞుడై రతిఁ
వేధించు సతులఁ బాంచాలుఁ డెపుడు

భద్రకుఁడు సూనె చిత్తిని ప్రాణవిభుఁడు
హాస్తినికి దత్తకుఁడు మనోహారుఁడు మిగులఁ
కూచిమారుండు శంఖిని కూర్చుప్రియుఁడుఁ
జాలఁ బద్మిని మెచ్చుఁ బాంచాలుఁ డెపుడు.

క. లోలాల భద్రకువిధమున
బాలలఁ బాంచాలురీతిఁ బ్రౌఢల నెల్లన్
జాలఁగ దత్తకుగతి జవ
రాలిం దగఁ గూచిమారరమణుఁడు గవయున్.

సీ. పరకాంతఁ గూడని పతి యనుకూలుండు
తరుణికి మొఱఁగునేఁ జారి శఠుండు
దక్షిణుం డాత్మ నందఱి సరిగాఁ జూచు
నపరాధి యయ్యుఁ గీడాడు ధృష్టు
విటుఁడు వేశ్యలయిండ్లు వెదకి క్రుమ్మఱుచుండు
మతసేవకుఁడు పీఠమర్దకుండు
నాగరకుఁడు పరస్త్రీగమనాపేక్ష
యుల విదూషకుఁ డుపహాస్యకారి
అరయ సారిక పతి కెనసైన బోటి
చతురభాషలఁ జతురిక చాలప్రోడ

సతులం బతులను గూర్చ సంచార నిపుణ
తిరుగు నే పనులకును దూతిక ధరిత్రి.

సీ. బాలయయ్యును గళాప్రౌఢి చూపువిదగ్ధ
యొకపాటి యుండుక్షమ నుండు మధ్య
యౌవనంబున నుండి యతిమూఢ యగుముగ్ధ
పరుషంబులాడుచుం బతిని పరుషు
లజ్జైన గరంగెడు సంగనా ముగ్ధ
సునయను పతి యుపేక్షిత గాత్రి
యాలిగి కృష్ణపకుపతికోపమని నేర
పతిభక్తిగలిగినసతి స్వకీయ
జార పరకీయయనియుం   నేత్రి
విత్తమంతయు లోంగొని వెడలద్రోయు
*   *   *   *   *
వారకాంతామణుల సాధారణాఖ్య.

సీ. ఆచారధీసుగుణాన్విత మునిసత్వ
నలి నిద్దురయు కోప నాగసత్వ
భూతసత్వయు నెంచుం గాదిదం గంతుపిట్ట
జడమతినాంగి పిశాచ సత్వ
గంధర్వసత్వ చక్కనిది పాడంగ నేర్చుం
దలంక దేహమునకు దైత్యసత్వ

శృంగారవతి కోమలాంగి కెన్నదగినట్ట్వ
ప్రాణేశుఁ గోరుచును యుతుసెజ్జ
జపితెవ్ ను సతి వి జాతి చరియా
నదికేలు జన న్నా తి వసంతాంగి
విసుగు గను పైర్వెళాలి సాన్యాలాము
చాతుసాయుగం కన్నిటను గూర్చి జాతెజాలా

సీ. స్వాధీనపతిక నిహాధీసు పశుపిగ
మెలుపంగ నేర్చిన మానసయుః
వాసకసజ్జిక పాదిరాకముమేను
సిల్గ శృంగారింపు చెందువడస
పరకాంతలఁగాని సతిరచిహ్నములు జూచి
ఎగరు ఖండితయును నన జగల
ఎమిరిరజము జేర్పకు రాకున్న గలరు
పడ విరహోత్కంఠితయను పాతాంగి
మొరలు ప్రోషితభర్తృకయున్న సతికి
పరరు గలహాంతరిత నాథు పరిగి ప్రేచి
వేగుఁ బతి నిచ్చఁగానక విప్రలబ్ధ
మఱువ కభిసారికాఖ్య ప్రస్వనును నిచ్చ.

* * * * *

క. ఏటికి మంచాలు మోయఁగ
నేటికి ద్రవ్యంబు జాలు నీ సుమనసుల్
నాటుకొన విభవము చెల్లని
మాటలఁ గరఁగించి కాలము మోపవాదమ్మునన్.

క. మన సెక్కఁగ బాహ్యార్థంబులను
బెనుపుచు లోకోర్వియుప్పు బెరయఁగ నెప్పుడున్
దన సుఖము గోరకుండు
మనుజుని బాయంగఁగలరె మానవులు జగతిన్.

సీ. మృదుమార్గమునఁ గాని కొనలేక గాల్పులు
చొరవఁ దీపోటులఁ జీల్చ విడుచు
మృదుమార్గమునఁ గాదె సదనదీజాతములు
కొండలఁ గదఁబాఱ గ్రుంగఁజేయు
మృదుమార్గమునఁ గాదె యదనెఱింగి మిళింద
మలుపుల తేనియ లాహరించు
మృదుమార్గమునఁ గాదె యాదిగాం చంద్రిక
మేలైన స్ఫటికంపు ఱాలు గరఁగు
గాన మృదురీతి మొనగాడు మానవుండు
మనవారి కైవశ్యములు లోనగఁగొనుచు

నఖిలకార్యంబులును వానిహస్తగతము
లెన్నిచూచిన సంశయ మింత లేదు.

వ. అని పాంచాలుండు పలికినఁ గూచిమారుం
డిట్లనియె.

క. ఒడలెల్లయుం దమక మూరక
బడలంగా నేమి నీకుఁ బ్రాభవమయ్యెన్
గడగూడి నరులు మాయలు
నుడుగక లోఁబడఁగఁ జేయుట చెప్పెద నిన్.

క. తిలకంబు వాలు మందును
దలముడి బాసటముగోలు తప్పులు నేర్పుల్
గలమానవునకు విధమున
జెలఁగ కమలాక్షి వారిపత్రులఁ జేకొనఁగ నశమే.

సీ. అవనింజరించుమ హరిణశాబకములు
మరపినఁ దిరుగవే నరులవెంట
నెట్టనవారకట్టి పెట్టంగఁ బెట్టిన
నుండవే ఘోరవిషోరగములు
వెరపున నొయ్యనఁ గఱపిన పలుకులు
పలుకవే పక్షులు ప్రతిభతోడ

చ. అరయఁగ మానహానిధన,
హాని సమంచితకీర్తి హానియున్
బరమవివేకహానియును
బాంధవహానియుఁ బ్రాణహానియున్
సురుచిరపుణ్యహానియును,
కొప్పడు నెప్పుడుఁ దప్పకుండఁగా
బరసతిగోరువారలకుఁ
బ్రమలు నెంతటివారికేనియున్.

క. పరనారీసంగమసుఖ
మరనిముసము పరధనాపహారణమున నిజో
దరపూర్తి కొన్ని దినములు
నరునకుఁ గల్పోపభోగనరకము పిదపన్.

క. తొత్తులఁ దగిలినవారికి
నెత్తిచెడున్ శ్రీలుచెంద వేకాలంబున్
హత్తదు మోక్షము మఱి వి
చ్చిత్తుగ మంత్రతంత్రసిద్ధులు మిగులన్.

చ. మునివరుఁడైన తాపసుఁడు
ముండమొకం బాకయింత చూచినన్

మొలఁగెడుపురుషునిఁ జూచిన
నెలుతకయూర్ధ్వదృష్టి యెట్టి నెంతుక కైనన్.

ఆ. చిన్నగుణము విడిచి చెలు కజ్జకరితెపు
గాని ంచుగాంగా కీతి
ంరవశేలఁపు మచ్చు మొఱఁగి యాల్లనఁ ియు
నేరకున్న యశేఁడు సిరిసూ ఁ.

వ. కాముసఁ సాధి మిస ంశకు సా కాలమా మూ
లంబని భద్రంగము ః ట్యటయు వ త్తకుం డిప్ల
సియె.

గీ. రమణి దసఁ బస్సఁ యయు మందయునులెస్స
దాన సౌఖ్యంబఁ దొంఁ మట గాని ్ర్వ
చెలుకు నలిసలిగాఁగను గొఱకి రసము
క్రోలుజాడల వెం యురఁ గోరు .

క. వదనమున నమృతరసమును
హృదయంబున విషమును దాచు నిపుణులకు సదాం
పటగాదె యనెర మానుచు
హృదయము తాపెన మొనపు రెఱఁగినజాణల్.

క. తావలవకున్న సౌఖ్యం
బేమియును లేదు వలచనే దుఃఖంబౌ
కావున నన్యస్త్రీరతి
యీ వసుమతిఁగూడదందు రెఱిఁగినజాణల్.

గీ. పగటి నుపవాసదినములఁ బర్వతిథుల
సంధ్యలను గాదు రతిసల్ప సజ్జనులకుఁ
బాయు నాయువు పగటిచేభంగ మొందుఁ
దాఁగు సంపద దుష్టసంతతిజనించు.

క. అతిసురతము రోగప్రద
మతిహ్రాసము సకలహానియగు నీరెండున్
కతిపయదినముల నరునికి
నతికష్టముఁ జేయునందు రాయుర్వేదుల్.

వ. అనుసమయంబున భద్రదత్త కూచిమార పాం
చాలాదులు, విటవిదూషకప్రేష్యనాగరకాదు
లుఁ జనుదెంచినఁ గూర్చుండుమని విద్యానిధి
పాంచాలునింజూచి మదనతంత్రంబులు మీ
కెఱుంగనివిలేవు; స్త్రీపురుషులకు జాతిలక్షణాం

లోభాత్మ్ముఁ డుడుగు ధర్మము
లోభం బపకీర్తి నరుని లోఁబడఁ జేయున్.

క. ఆకుంట్రాఁతలు సమ్మక
కోకలు పూకలును పలిగఁ గూస్తు రటంచున్
గీకంకు వచ్చువిటుగని
కూకులువ(స)స్తులునుగో వెగొంతుంటసనుల్.

వ. అని దత్తకుంపు పలికిన విటుం డిట్లనియె.

క. కులసతి సంతానార్థము
నిం దాసీసంగమంబు హీనము పరకాం
తలు హానియనుచుఁ గాదే
వెంయూంద్రస్పృశించె నజుఁడు విశ్వములోనన్.

క. వెఱ పుడిగి యిచ్చవచ్చిన
పెఱుఁగునఁ గలయంగవచ్చు ధ్వాతి వారస్త్రీ
చెఱకు నడు మనిన సందున్
గొఱఁత మొదయదియనుభవించుగుణాగమ్యాలకున్.

క. దివిజులకును రంభాదులు
భువిజనులకు వారసతులు భోగాస్పద లీ

యువిదలఁ గూడెడిభాగ్యము
లవిరళపుణ్యులకుఁగాక యన్యులకె తెలియన్.

చ. క్రతువులు చేసి నాకమును
కామము లభ్యసనం బొనర్చి సు
వ్రతులగు భూసురోత్తములు
వారితనిర్జరకామినీకుచో
న్నతపరిరంభసౌఖ్యములు
నానగ నీనెడివారకామినీ
రతిఁ దృజియించువారలు తి
రస్కృతులె న్నఁగ ముజ్జగంబులన్.

క. కలయికము లెఱిఁగి విటులం
గలయుచు ఘనమానమిగులఁగలుఁగకనునులన్
ఖలులన్ సరిగాఁ జూడక
మోఁగెడు వారాంగనలనుమెచ్చఁగవలయున్.

క. అని విటుఁ డాడిన మాటకుఁ
గనలుచు నాగరకుఁడని మోఁగటకట నేఁడీ
వినరానిమాట నీచే
వినవలసెఁ వీనులందు వీఱెడి భంగిన్.

క. వాసి చెడుదాసివలనన్
గాసును వీసంబు వేశ్యకతమునఁ బోవున్
దోసంబు విధవ పరసతి
యేసుఖకారిణి యటంచు నింద్రుం డనఁడా.

క. మగనికి వెఱవక యింటికిఁ
దగఁదానేకర్త్రయగుచుఁ దత్పరవృత్తిన్
వగగలదై వెలిఁదిరిగెడు
మగువం గెడగూడువాఁడు మదనుఁడు గాఁడే.

క. విను వింతలైనసౌఖ్యము
లనుబొందుచునెపుడువేడ్కలనుదనియుచుఁదా
ననువరియై పను లెడపుచుఁ
గని తిరిగిన నేమిప్రాప్తి కామ్యార్థంబుల్.

వ. అనిన విదూషకుం డిట్లనియె.

గీ. తొత్తువలనఁబోవు దొరతనం బంతయు
వేశ్యవలన నర్థవితతి యణఁగుఁ
బరవధూటివలనఁ బ్రాణంబు పై వచ్చు
విధవఁబొంద మేలు విరహులకును.

* * * * *

ఆ. అనిన నట్టగించి యానో విటుడాపుడు,
తగును మెచ్చ నీకుఁ దగినవారి
దొరవు చాలుఁజాలు దొంగుమాటలు కల్చు
కొనుచు వీరమర్దకుండు పలికె.

క. వాసికిని వేశ్యఁబొందిన
గాసులు చేదిగును సుగతి గలుగదు పోవ్వు
మీసాలు మీఁది తేనియ
దాసియగా కితరజనుల్ గలుగఁగ నేలా.

క. పిడియు మమగదు గుద్దుల్
కోడదు గాఢంపురతుల్ కులుకదు కలలోఁ
జూడదు గరగరికలు మఱి
యీడా దాసికిని జగతి నేకాలములన్.

క. కాసులు వెమ్మని యడుగదు
చేసన్నలవచ్చు రతికిఁ జేరగ నెపుడున్
మూసిన ముత్తెముఁ బోలెడి
దాసి నదాసీన మాటఁదగ వెవ్వరికిన్.

వ. అని వీరమర్దకుండు పలికినపలుకులకు సుశీలుం
డిట్లనియె.

క. శ్వేతాదులు కైవల్యా
ఖ్యాతమతిం గనిరి వేశ్యలందున కాదా
జాతియు నీతియుఁ గలిగిన
యూంతెఱవలపొందువలన హానియుఁగలదే.

వ. అనిన విని మల్లికాముఖు పక్కాధ యొసంగింపు
మనిన.

మ. సరసౌదార్యవినిర్జితామరగవీ
సంతానచింతామణీ
వరపాథోధిశశాంక శాంకరపద
ద్వంద్వార్చనాసంతతా
వరసంవర్ధితగోత్ర గోత్రరిపునా
థారణ్యాసంపూర్ణభా
సురభోగాస్పదశోభ శోభనమహా
చూడీస్థగ్రామణీ.

క. జంభాహితవరకుంభివి
జృంభితదోర్దండసత్త్వసింధుగభీరా
శంభుపదపద్మలీలా
బంభరసోమాంబికాతపఃఫలరూపా!

మాలిని

విమతజనవిదూరా వేదమార్గానుసారా
శమితసకలదోషా సాధురక్షావిభూషా
హిమకరసమరూపా యుద్ధబాహుప్రతాపా
సముచితమధురభోగా సత్వసద్యానురాగా.

గద్యము.

ఇది శ్రీమత్సకలసుకవిమిత్ర గోపగామాత్య
పుత్ర సరసకవితాధుర్య యుత్తయార్యనామధేయ
ప్రణీతంబైన మలహణచరిత్రం
బను మహాప్రబంధంబునందు,
ద్వితీయాశ్వాసము
సంపూర్ణము

శ్రీః

శృంగార మల్హణచరిత్ర

తృతీయాశ్వాసము

శ్రీరంగధామమంగళ
కారణకరహాటలాటకర్ణాటకగాం
ధారనరనాథకృతస
త్కారగుణాస్పద్య చూడికాళామాత్యా.

వ. అవధరింపుము సుశీలుండు మహామునకి ట్లనియె.

సీ. అవని నవంతికయను పట్టణంబున
వాయ శ్వేతుండను విప్రుఁ డొకఁడు
తలిదండ్రిమాట వినుఁ గేర్పుఁ దన్నుఁడు
గురుల పాసతి యన్నఁ బరుస నేను
బాంధవులన్నను బరిహాసములు సేయు
విద్వాంసు లన్నను వెక్కిరించు

పెద్దలఁ గన్నను బ్రేమముల్ పల్కును
సుజానులఁ జూచిగన్న మాటీపడును
దైవతాంతర మన్నను దప్పనాఁడు
జపతపంబులు దలఁచినఁ జప్పరించు
క్రతువులన్నను మాటకె కల్లలాడు
నతిథులన్నను మండుచు నసిచిపడును.

సీ. దరిబేసులన్నను దద్దయుఁ గొనియాడుఁ
జైనులఁ గన్నను సంతసిల్లుఁ
గుచ్చితకాంత్రన్న గొండాటములు సేయుఁ
బాషండులన్నను బరిణమించు
మాతంగు లన్నను మఱిచేరరమ్మను
బలుగాకు లన్నను భక్తిసేయు
ఘాతకులన్నను బాయఁ డెప్రొద్దును
గుండగోళకులన్నఁ గీర్తించు
జారచోరులఁ గన్నను సంతసిల్లుఁ
గట్టుపోతులఁ జూడగన్నఁ గౌఁగలించు
వేశ్యదాసులఁ జూడగన్న విచ్చగించు
దూషకుల గన్నఁ జెగఁబాసి తోఁగఁ జెప్పుడు.

చ. వెలితలఁబుట్టమందులిడ
వేఁదుఱుబెట్టును జూదమాడి ని
చ్చలు చని జూదకట్ట కడ
సారెకు నోడ్డున కోడిపోరు లే
బలితపుటాటకైనఁ బయి
పందెము పెట్టును జాగిలంబులన్
వలలు ఘటించి వేఁటసని
వంచన లేక వధించు జీవులన్.

గీ. కుడువఁగూర్చుండి యన్న మాకూటికపను
జందె మొకచేతఁ బట్టుక సంధ్యవార్చుఁ
గాళ్లుచేతులు నెన్నఁడుఁ గడుగుకొనఁడు
విడుచుఁ గాళ్లడి నిలుచుండి నడచినడచి.

సీ. మరపిసన్యాసుల మాచకమ్మలఁగూర్చి
తలవరులకుఁ జెప్పి దండుగోర్చు
తివిరికొత్తములోనఁ దీర్థవాసుల నిల్చి
పరిహాసములు చేసి బందుగేయు
వెస దిగంబరులకు వీర్యంబు గల్పించి
సంతలఁగదియించు సాధుఁబోలి

పరచుటిల్లాండ్రను బైకొని ప్రమాయించుఁ
దనుఁబూనె బ్రమయించి ధనము దివియు
మెఱసిపో యింటివారలు మేలుకొల్పి
తవిలి దొంగలచేతికి దొల్లెసఁగి
మూఢిఁదాలను గొంతిగొట్టుచుఁ బెట్టి
నిక్కి తెగనీసుఁ దనుఁదానె వెక్కిరించు.

౫. పాంచరాత్రికమన్నఁ బాలును బసాదము
మఱిగూర్చుకొని యెడలఁదె సటుము
బూతిఁ జ్ఛమాటన్న గరుపెట్టు బూడిద
పెంచుకట్లాలు చాలఁ బెట్టుకొనును
కాకొల్లి నరసన్నఁ గదలును నెదురుగాఁ
దలవిరఁబోసుకో దాఁకుకొనుము
శివసత్తి పెమ్మన్న గవుదలు మోపనింపఁ
బూతచెందరమును బూసి పెదలు
చెలఁగి రాజులతంతెన్న చిమ్మటపగు
బడుచుగఁ పాటఁబాడుచుఁ బాత్రలాడు
వాలుచు షడ్దర్శనంబులు ప్రాంతకోక
యనఁగఁ జరియించుచుండె నయ్యపనిసురుడు.

సీ. వలను మీఱంగఁ జంద్రవంకతోఁ దిరు నామ
పెట్టి గంధపుగీరుబొట్టమర్చి
నడుమ విభూతి నిండఁగఁ బూసి మొలలోన
జుక్కబొట్టను దిరుచూర్ణమునిచి
చిగురుగోళ్లను బాలు సిగ నిక్కఁగావేసి
కదలిపూతేకులు గానఁ జెరివి
నెఱికదుప్పటి కొంగు నేలజీరఁగఁ గప్పి
వెలిదూలగోణాము వ్రేళ్ల నిడిచి
కప్పు వెట్టిన ముసుగంట్ల కడలు విడముఁ
జప్పరింపుచు వేదపులు నందుకొల్పి
గిరుకు సింగాణి కొళ్లను నోఁటియమెటియ
నిక్కుచును సల్గుచును నట్టి సింగమోడ.

సీ. జంతాలుగనుఁగొన్న సరసంబులాడుచుఁ
వెడపెలగనుఁగొన్నఁ జేర జనుచు
భామలనుగన్నఁ బ్రాణంబులొసఁగుచు
దాసకాంతనుగన్న నాసపడుచు
దేబెలఁ గనుఁగొన్న వాబల్కిఁ జూపుచు
దాసికత్తెలగన్నఁ దారసిలుచు

దాసిజనముఁ గన్నఁ దకపికల్ వెట్టుచు
ప్రాగుఁ గోములఁ గన్నఁ దనిసినగుచు
జారులను గన్నఁ జన్నొప్పి చఱచుకొనుచు
వేశ్యలను గన్న మోముల వ్రేలఁబడుచు
బందెతలఁ గన్నఁ గనాక యండఁగొనుచు
విత్తయునుగన్న దూరంబు వేగజనుచు.

క. మఱిగి కడునప్పురంబునఁ
దిరుగుచుఁ బెనులెన్న దేశద్రిమ్మరి యనఁగా
బరికించి యెల్లచోటుల
వెరవారఁగ వెట్టివేసి విరసినపదునన్.

క. విటలాటకీయను లంకెయు
నటులంబడి సొక్కి సొక్కి పదమదవై తా
నటునిటుఁ బోవను జాలక
చిటిముడిచేఁ గాసులెల్ల జెల్లఁగఁ గొల్లకెన్.

క. సత్వర్షంబులు వెల్లన
యతికష్టపు జంతుగాన నదియున్ నానిన్
గతిచెడి సవ్యాక పెలునఁగ
బతిచెడియయ్యొంతిపొందుఁబ యకయనున్.

చ. మునుకొని పట్టుగొట్టియుం
మ్రుచ్చిలి పాత్రుఁ దెచ్చియిచ్చునో
య్యాసఁ దెరవాటుగొట్టి కం
యర్థము దానికిఁ బెట్టుకొనటం
గసలుచు గేయునుం బగులుఁ
గట్టెలు సీస్లను మోచు పారునే
సనుంకుఁ దానె పంచఁగం
పాటులనూబడు నెల్లభంగులన్.

చ. తలతల దంతకాంతములు
దాఁకఁగఁ బ్రక్కలు వీపు నంపఁగా
వొటజొట నీళ్లముక్కలను
జూపులఁ గ్రమ్మఁగఁ గాళ్లఁ జేతులున్
చుటచుట గోరబోర నెలు
మూఁచినఁ దానగు శీతవేళలన్
దాటదుటఁ బాలుచున్ బనులు
దూకొనిచేయును దానికెప్పుడున్.

ఉ. ఎండను భూమి వత్సాయి
యెల్లెడ శేషఫణామణి ద్యుతుల్

గాఁడఁగఱ ప్రభం బెనుపఁ
జాలి తృణంబులు తరుప్రకాండముల్
మండఁగఁ బొట్టయుం దలయు
మాఁడఁగ నిప్పులు చల్లునేసవిన్
కొంపలు కేఁగి యూరకమ్ముఁ
కూరలుఁ గాయలు వెచ్చు దానికిన్.

చ. పిడుగులు వ్రేసి సృష్టిపై
క్రోలిపడన్ బెనుగాలి రువ్వఁగన్
సుడివడఁగొట్ట మేఘములు
జోగిన బాములు వ్రేలఁ గట్టిన
ట్లుడుగక మిన్ను దూటుపడ
నో యన బెన్ జడివట్టి మోదఁగా
జడియక వాన కాలమున
నాగెరుఁ జేయును దానికిం బనుల్.

క. చలియెడ లెక్కఁగక యీగతి
పంచినపుం డరిగి దాని వలఁబడి దానన్
పలుకాలు నిలువఁదీఱక
మొలఁగంగా నొక్కనాఁడు మొలఁతుకయంతన్.

క. తలకడక యర్ధరాత్రం
బలరఁగ నయ్యమ్మపూజ కలరులు దేవా
తెలుఁప వనవుడును దానికిఁ
దంఁకుచుఁదానున్న నిచటదాఁచితిననుడున్.

గీ. పాఱినగరితోఁటపైఁ గావలున్నట్టి
వారికన్ను మొరగి బీరమునకు
కోట వెలుగు ప్రోకిగొబ్బున దిగజాఱి
విరులు చాలఁ గోసి వెడలిమగుడి.

క. తడవాయె ననుచుఁ గామిని
కడుఁ దిట్టునో మిన్నకేనిఁ గట్టునో కొడిమల్
వడి నేమిసేతు నింక నని
వడి దప్పకయుండె నతఁడు పరుగునరాగన్.

క. మంకుతనంబున హేయపుఁ
బంకములో నొక్కపూవుఁ బడుటయు దానిన్
శంకించి తివియ నోడుచు
శంకరు కర్పణమటంచుఁ జనియెను వేగన్.

వ. చని ముందటం బెట్టిన మండిపడి యింతతడ
వుండుట కేమినిమిత్తంబు, అపవిత్రజన్మంబునం

బుట్టిన నిన్నుఁ బాపమునిఁ జేసితి కృతఘ్నుండవై
మఱచితే యని యదల్చిన నతండును గజగజ
వణంకి యియ్యపరాధంబు సహింపుమని పదం
బుల కెరఁగిన శిరంబుఁదన్ని విదల్చుకొను మఁ
గోపావేశంబుననుండె నంత వనపాలురు మేలు
కాంచి తలవరుల కెఱిఁగించిన.

క. కొలకొలన పట్టు నేచని
యిలుచుట్టుక వాని దాని యిలు తేవికడక్
తలవరుల నిల్పి వారల,
దలిరులునుం దెచ్చి చూపఁదగునే యనుచున్.

క. ఇలఁ దిట్టుకొంచు మోదుచు
నులుకం గదియంగఁ గనలి యుద్యానములో
పలి కెట్లు వీఁడుచొచ్చెనో
తలఁ కించుక లేక యనిన ధరణీశుండున్.

గీ. చంపవలదు వీండ్ర సర్వస్వమును గొని
విడిచి యిప్పురంబు వెడలఁద్రోయుఁ
డనినఁ దలవరులును నట్ల వారలచేతి
విత్తమెల్లఁదోఁచి వెడలద్రోఁయ.

క. అర్థము తను గడియించును
నర్థంబును దాఁ గడించునది యాయాసకం
వ్యర్థంపు ముందె యూరకె
యర్థమునకుఁ బాగిలిపొరిలియసువులతోఁ బోఁగేల.

వ. అంత నతండును దద్వ్యాయోగవేదనం గ్రాఁగి
శరీరంబు దొఱంగుటయు యమకింకరులుం
బఱతెంచి వానిఁబట్టుకొని పోయి జమునిముం
దటం బెట్టిన బిట్టుమిట్టిపడి యతండును.

గీ. చిత్రగుప్తులఁ బిలిచి యీ చెడుగు చేసి
నట్టిదోషంబు లేమేమియనిన వారు
కవిలె వీక్షించి వానిపైఁగనలుచుచు
దేవ వినుమని చెప్పిరి తేటపడఁగ.

సీ. పశుహత్య లన్నను బదునేడు లక్షలు
స్త్రీహత్య లన్ననుఁ జెప్పనరిది
శిశుహత్య లనిన నెంచెదము మేమన రాదు
బ్రహ్మహత్యలు వే లపరిమితములు
నర్బుదంబులు దాటు నటు భ్రూణహత్యలు
చౌర్యవర్తనములు సంఖ్య గడుచు

బరదార సత్త్వముల్ పరికింప మితి లేవు
తక్కుఁ దోషంబులు లెక్కలేవు
కడలి తరఁగలైన నుడుగణంబైనను
ఇసుకరాసులైన నెంచవచ్చు
నీఁవుచేసినట్టి వివిధపాతకములు
దెలుప బ్రహ్మకైనఁ దరము గాదు.

వ. అనుటయు దండధరుండు మండిపడి వానిం
జూచి నిజకింకరులతో నిట్లనియె.

సీ. పరసతిపై దృష్టి పఱపినఁ గన్నుల
నెఱ్ఱఁగ్రాఁగినయట్టి యినుముఁ బోయుఁ
ఇతరాంగనలయిండ్లఁ కేఁగిన పదముల
నాటుఁడు క్రొవ్వాఁడి నారసములు
మోసని యొండులసొమ్ము ముచ్చిలుచేతులఁ
జొనుపుండుసూదులు మనిపి నినిపి
యన్యకాంతలచన్నులానినయురమున
నెత్తుఁడు కరఁగిన యినుపముద్దఁ
జేరి కొండెంబు నొరులకుఁ జెప్పినట్టి
జిహ్వఁ గత్తుల నింతింత చీఱి విడుఁడు

మించి యన్యాయవిత్త మార్జించినట్టి
కుటిలదేహంబు అంపానఁగోయుఁ డిపుడు.

సీ. ఇతరకాంతలఁ దనకోప నిచ్చగించి
యుపరిసురతంబు సలుపంగ నొడ్డుకొన్న
యల్లచోటులఁ గ్రాఁగిన యట్టి లోహ
పాత్ర నెత్తుఁడు కడుఁగ్రాఁగి భస్మముగను.

ఉ. పట్టుఁడు కాయముం దపుడ
సందులు పుల్లఁగ్రేపి సంపెటల్
గొట్టుఁడు కర్పటంబవియ
గ్రుద్దుల ద్రొబ్బుఁడు చిల్లఁగోలలన్
గుట్టుఁడు గొంతుగోళ్ళ ముకు
గోళ్ళను మొత్తుఁడు తప్తలోహముల్
పట్టనఁ జేతి పొట్టనిడి
చర్మముఁ గోయుఁడు తిత్తి దోఁపుడున్.

వ. అనుటయు దేవా! యితండొక్కనాఁ డర్ధరా
త్రంబున వేశ్యకుం బూవులు గొనిపోవునెడ
నపాత్రస్థలంబున నొక్కపుష్పంబు పడిన నది
తనకుం గొఱగామి శివార్పణంబు చేసెనని

చెప్పిన మహాభుజంగంబునకు బజనిక చూపి
నట్టుం బలె నమ్మాటకు సంతోషించి యాతని
నిరాత్రి రంభాసంభోగంబు చేయించి పిదప
దండంబున దాటింపుడనిన వారలు దండధరు
నానతిం జని యావృత్తాంతంబంతయు నెఱుం
గ రంభ కొప్పరజెప్పిన నారంభయు నతని
యభ్యంతరగృహంబునకుం గొనిపోయె.

గీ. హంసతూలికపాన్పుపై నతని నునిచి
యుచితగోష్ఠులు మల్లెన హృదయము మఱఁగి
యిష్ట మొనరించి యనేక సంతుష్టుఁ జేసి
బుద్ధి చెప్పఁగఁదొడఁగె నప్పువ్వుఁబోఁడి.

* * * * *

క. ఒకపుష్పము సర్వేశ్వరు
నకు నిడి కాంచితివి నిప్పు నవ్యసుఖం()
ల్లికలో నిప్పు నర్పించినఁ
బ్రకటంబుగఁ బడయరాదె పదవులు గాంచి!

క. ఈయింద్రుఁడే కుబేరుం
డీయసురపుఁ డీయగస్త్యుఁ డీపద్మభవుం

డీయురగశాయి మొదలుగఁ
గాఁ బ్రజహారులైనఁ గాదె ఘనులై రెపుడున్.

క. అని రంభతోడ వాఁ డి
ట్లను నా కివియో యింక నతివా, యెంతో
పెనుగూడు సౌఖ్యమునకును
బ్రాపింపఁగ నపహరింపఁ దప్పులు సరియో?

వ. అనుటయు రంభ వానితో నిట్లనియె.

గీ. ఊరకె త్రెడ్డునాకి యుపవాసముండిరేని
ట్లా చిన్నపనికి నింతవిసఁగ
హాయని నాల్గుజాము లర్పింపు సుఖసౌ
ఖ్యములు దాన నీకు నబ్బఁగలవు.

* * * * *

గీ. సౌఖ్యమనుభవింప సంతతపుణ్యంబుఁ
బోవు మూలధనము పోయినట్లు
వరుసఁ బుణ్యధనము వర్ధిల్లునట్లుగా
నిత్యసౌఖ్య మంద నేర్చు టురవు.

* * * * *

గీ. మలముఁ బోలు నెమ్ముకలును శ్లేష్మంబును
మొదలుగాఁగనైన మురికి డొక్కఁ

జూచి యంజెల్లఁ జొక్కుదు మూరక
యిందు వలన సౌఖ్యమేమిగలదు.

క. జనకునాన సుత జనయిత్రి పీఁఠాన
స్వామి ఘునిపాను భర్తనాన
సుందరాంగులగన శంభుఁగొలువ యసుపుము
మూర్ఖపతితము చెప్పంగ మూపకొనుగు.

క. అపుడు రంభసూచి యల్లన ప్రియమా
నూరకున్నఁ బలికె వారిదాపి
శ్వేతవర్ణ, చనన్యఁ జేకొను నామీఁద
యయవ స్త్రీ, యాక్రమాల.

సీ. తెలిచి యుల్కించుము విడలించుకొని తెచ్చి
యింతమాత్రమునకు నిటియానిసఁ
జెన్నొ మెయియైనఁ జేసెద సమూట
యనిన రంభ పలికె నతినింతగా.

క. అచలసుతాథి బాహ్యాంతి
శ్శుచివై యీనాల్గుజాలు సోమార్ధధరుఁ
జూచితోఁ బూజింపుము కృ
ష్ణచతుర్దశి నలుఁ మేలు జాగరమునకున్.

క. పరమేశునాఁటిరాత్రిం
బరికించినఁ దనకు నింకఁ ఘోర మటంచున్
దురితంబులు నిద్రాకృతి
సురమునిముఖ్యులకునైనఁ జూపుల గ్రమ్మున్.

వ. అని చెప్పి రుద్రాక్షభూతిభూషణుం గావించి నిజోద్యానమున నున్న శివలింగంబునకు మ్రొక్కించి గంధపుష్పాక్షతలు, ధూపదీప నైవేద్యంబులు సమర్పించి సర్వేశ్వరున కర్పించుమని యతనికరంబున కొండొండ యందిచ్చుచుఁ బ్రియంబున.

సీ. అర్కపుష్పంబుల నభవునిఁ బూజింపఁ
బరధనాహార మహాపాపమణఁగు
దూర్వాంకురంబుల శివునిఁ బూజింపఁ
బరసతీసంగమపాప మణఁగు
తులసీదళంబుల ధూర్జటిఁ బూజింపఁ
బరనిందచేనైన పాప మణఁగు
మారేడుదళముల మఱి శివుఁ బూజింప
బ్రహ్మహత్యాదిక పంకమణఁగు

వస్త్రగంధంబుల నభవుని బూజింపఁ
బరహింసనక్రూరపాప మణఁగు
ధూప మర్పింపఁ గలుషనిర్ధూమకరము
దీప మర్పింప నజ్ఞానతిమిర మణఁగు
నక్షతలఁ బూజసేయఁ గామ్యార్థ మొదవు
భవుని భావింప సాయుజ్యపదము గలుగు.

క. వెలిదమ్ములఁ గెందమ్ములఁ
గలువలఁ జెంగల్వవిరులఁ గాంచనములఁ దా
మ్ములు మఱి దుత్తూరంబులఁ
గలయఁగఁ బూజింపు మఖిలకలుష మణఁగున్.

క. విమలంబుగ నైవేద్యము
నమరఁగ సర్వేశ్వరునకు నర్పించిన రా
జ్యము గల్గు వీడియమ్ముల
నమితంబుగ సౌఖ్య మొదవు ననవరతంబున్.

గీ. అనఁగ నతఁడు శివుని నట్ల నాలుగుజాము
లోజ మేలుకాంచి పూజసేయ
వేగ వచ్చినంత వేవేగ జముభటుల్
వచ్చి రంభ యింటివద్ద నిలిచి.

మత్తకోకిల

నిన్న నేమిట నస్పృశించిన
నీచుఁ డెక్కడనున్న వాఁ
డన్న వారలతోడ రంభయు
నల్లవాఁడని చూపిన౯
కన్ను విచ్చియుఁ జూడ భీతిలి
కంపమొందుచు నేఁగినా
నన్నవర్తినుఁడైన కాలుని
సమ్ముఖంబునఁ జెప్పెనన్.

గీ. జముఁడు మండుచు నానిపైఁ జూప నలిగి
యెదురుదేరంగ శివదూత లతనిఁ దెలిపి
వరవిమానంబుఁ గొంచును వచ్చుటయును
జూచి వెఱఁగంది మదిఁ గుంద చోద్యమంద.

క. భూతపతియాజ్ఞఁ దప్పిన
నాతత మతఁ డల్గవచ్చు నగు చేమిటికిఁ
పాతకుల కడ్డ నేటికి
నీతెఱఁ గెఱఁగింపుఁ డనిన నెంతయు వారల్.

క. శివరాత్రి నాల్గుజాములును
శివునిం బూజించి నొందె శివనామంబుల్
శివలాంఛనములు గొల్చును
శివుఁ డెఱుఁగుఁ డేకాక మర్త్యుఁ డెవ్వఁడుఁ జెప్పుమా.

వ. అనఘుఁడు సద్గురుఁడు శివశరణాగ్రేసరుఁడును
మార్కండేయునికై శివునిచేఁ బలికిన వాక్యములో
వాలు మామహాత్మ్యంబు నవ్వరేఁగాఁ
జాలుదురు రవి మన్నించి జనులు పజ్ఞా
నంబున కరిగి నంత నాశ్వాసమును వినోదా
హింసింపక శివునిసన్నిధికి వచ్చి సాష్టాంగదండ
ప్రణామంబు లాచరించిన యంత నీశ్వరుం
తో నిక ప్రమథసత్రాగ్రగణంగాంగ ను లైను
గుణములుగల వాతాంగన లగలసిన వారలకు
మోక్షంబు సిద్ధింపకుండునే యని సుశీలుండు
చెప్పిన విద్యావినయము లెట్టియట్లు తెల్పదని
యుండఁజ నుచరించి పొందనిదియనిపెను వారును
మలహరాఖ్యుండును జనుదెంచి రంత.

క. ప్రాచీపథ్యాలలామ ప్ర
తీచీ సతిమీఁద నగవుఁగీలింపంగా

వైచిన మణికంకణామునఁ
ప్రాచుర్యస్ఫురణఁ దరణి సమమటవ్రాలెక్.

క. ఇనుఁ డపరజలధి శశి తూ
ర్పునఁ దోఁచిరి కెంపువడగ పాలుపొంద నభం
బను దంతికి నిటసంకెం
గనకపుఘంటికలు సురలు గట్టిరొ యనఁగన్.

క. నలిచెంగావులుఁ గపురపు
గుళికలు పరితాప మణఁచుకొఱకై దివిజుల్
మలహము కొనఁగూర్చిరో యన
నెలకొన నీరసముతోడ నింగిం జుక్కల్.

మ. అట కాంచెన్ ధరణీసుతుండు ననసం
ధ్యానేక వేలాగ్రస
ర్వాటనేందీవరసాంద్రకందళమరం
దానందధారావళీ
నటదందందరబృందకుందినసదా
నందేందిరావందివి
స్ఫుటగానామృతసారసారముఁ గన
ద్భాసారకాసారమున్.

చ. (?)ప్రతిమున లోన దేటి యాను
పక్ష ముకుళించెడి తమ్మి యొప్పనా
రతి సఖిని బిరండి పా
రాజు రవాజు సిఫాంగరావముల్
హితమతి నేరతంబు తగ
నిందరస స్త్వస శాల యూవిశా
పతి కెలఁకిక్కి కూయు పసు
బాలికఁ బందె వధూటియో యనన్.

సీ. ఇంపుపస్వైదక్రేన నించుక గాస్పించు
శచిదేవి దాపటికుచ మనంగ
విరహులపై దండువెడలంగఁ దమకించు
పలురాజు కెంపుగోవడ మనంగ
ఘనజగన్మోహనగంధచూర్ణం బిడ
రంజిల్లురత్నకరండ మనఁగ
నమరేంద్రముఖ్య లోయ్యానఁ గ్రోలనిచ్చినఁ
గోమరాగ నమృతంపుఁ గుంభమనఁగ.
గాయసిద్ధికి సిద్ధసంఘంబు లెల్లఁ
గూర్చుసిద్ధరసంబుల ఘుటిక యనఁగ

సమరు రతిదేవి మెఱుఁగుటద్దమో యనంగ
నిందుఁ డుదయించె లోకానందముగను.

వ. అంత నామంగళాంగియును సంధ్యాదికృత్యం
బులు దీర్చి పుష్పసుగంధిం దలంచి సఖుల
తోడ నిట్లనియె.

క. ఉడుగని విరహానలమునఁ
బడి వడిఁ గమునొచ్చి మిగుల బదలిన వారిన్
గడఁ గూర్పకంటెఁ గార్యము
విడఁ బాపఁ దలంచుకంటెఁ బాపముఁ గలదే.

తే. విరులు గంధంబు మిగులను వెట్ట యగును
చెలులమాటలు చెవులకుఁ జేఁదులగును
ప్రాణపదమైన యంగనఁ బాయుకంటె
మఱియు దుఃఖంబు గలదో యుమ్మలికఁ దలంప.

ఉ. మక్కువఁ బుష్పగంధి పుర
మర్దనుసన్నిధి నాటలాడి తా
నెక్కువ కేఁగుదెంచెఁ గర
తీశ్వరు పట్టపుటేనుఁగో యనన్

జెక్కుల మించు తేజమును
సిబ్బెపుగుబ్బలు మందయానముల్
చొక్కపుఁ గాంచికారవము
సొంపును నామదిఁ బాయ దెప్పుడున్.

చ. నిలిచినయట్టి తావునను
నిల్వఁగ నోఁపదు డెంద మెంతయు
గలచినయట్టు లయ్యెడును
గంటికి నిద్దుర రాదు దేహమున్
గొలుపక తేచిన ట్లగుచుఁ
గ్రమ్మరిలంగను నోఁపవచ్చునే
కలదొకొ పుష్పగంధి నిఁకఁ
గన్గొను భాగ్యము నాకు నిమ్మెయిన్.

వ. అనుటయు సుశీలుండును మలహాణునిం జూచి పుష్పగంధి జనయిత్రి హృదయం బరసివచ్చెదఁ జింతింపకుండుమని యతిరభసంబునం జని మదనసేనం గనుంగొని యిట్లనియె.

క. ధనము గడియింపవచ్చును
విను మెవ్వరికైన మంచివిద్యయుఁ బుణ్యం

బాను గీర్తి గలుగుఁ బొందులు
వనితా, ఘటియింపరాదు వసుమతిలోనన్

క. మలహాణ పుష్పసుగంధులు
వెలయుంగాఁ గూడి చదువ వీనుల కింపై
యలవడు పరమానందము
తలఁపఁగ నిపుడేల వాసి తక్కరొ, యనినన్.

క. నెట్టుకొని పట్టి మాయలఁ
బెట్టకుమీ నీవు మీనుపల్లకఁతల్
పుట్టించి వేయుమాటలు
వెట్టక మరునైనఁ బాటు పల్కఁగ నియన్.

ఆ. కుదువఁ గట్టలేదు కొండిక తెనవంక
వట్టి నింద పడఁగవలసె నుఱక
చదువు దయ్యమెుఱఁగుఁ జాలును బదివేలు
వచ్చె నతనిపొందు వలదు మాకు.

క. మలహాణు సుద్దులు చెప్పకు
తలఁపఁగ వెనుకటివె చాలుఁ దక్కెనవేమో
తెలుపుము పురిలో వార్తలు
కలిపోసిన నట్లవంకఁ గనుఁగొనఁ దగునే.

ఉ. ఎక్కసవానికిం గొంచుచ
మేనుఁగటన్న విధంబు దా మదిం
బొక్కుచు నల్లనాఁటి మన
పుష్పసుగంధి యటంచుఁ జూచెనో
మక్కువగ్గలైనేని వెడ
మాటలు మాయలు మాని గ్రక్కునన్.
రొక్కము వేయుమాడ లిటు
రో వెంః చెమ్మను మొక్కపాటకునన్.

వ. అనుటయును సుశీలుండు పల్లిస్లి మోదియు
నాపలేక మగిడెంజనియె. పుష్పగంధియుఁ
జాలమార్గంబునం జూచి పురపురం బొక్కు
చున్న సతిమూర్ఖుండైన యవ్వైశ్యుండును.

సీ. మొగమెత్తకుండెనుఁ దగిరి శిరసియుమీద
యనుచుఁ జేతులువట్టి యదుముకొనును
జూడ కూరకయున్న సుద్దు లేమందువు
చెప్పుమంచును మీఁదఁ జేయివేయుఁ
బలుక కూరకయున్న బాపులే నీవలెఁ
బండుకోరాదని పట్టుఁ జెయ్యిఁ

గదియ కూరకయున్నఁ జదువులు చదువుచు
నిది మేలుకాదని యెత్తికొనును
గన్నుమూసిన పొట్టిరాగాలు సేయు
నదరిపడి మిన్నకేసియు నాపులించు
నిదురఁబోనీఁడు మేల్కొని నిలువనీఁడు
పలికి నేఁగిన చానును వెంట నడుగు.

క. నిలుకాలనిలుపనియక
కలుషాత్ముఁడు బాధపెట్టఁగా విధి నాత్మన్
బలుమాఱు దూఱుఁ గోమటి
కొలమక్కట గలిగెనంచుఁ గుందుచునాత్మన్.

సీ. మందులు పెట్టిరో మఱగి మాపటినుండి
గుండె దీసినదనుఁ గొంతతడవు
పైత్యరోగంబుగా నొప్పు బగబగమనుచునో
కొలుపుచున్నది యను కొంతతడవు
తలనొప్పి ఘనమోరి తాళ యారదోయని
కూఁతలు పెట్టును గొంతతడవు
కనుదృష్టి దాఁకెఁ బోలును నాకు నని యాపు
వింతలు వెట్టును గొంతతడవు

కడుపులోనంటుసొంటేమొ వడిగ నిపుడు
కుట్టుచున్నది యనుచుండుఁ గొంతతడవు
తివిరి కయ్యంబు పట్టెనో దేహమునకు
గుణముగా దనుచుండును గొంతతడవు.

క. పుటపాకంబగు వేదన
నెటువలె సైరింపవచ్చు హృదయేశ్వరు గాఁ
గిట సౌఖ్యజలధిలోఁ బం
డుటయంతయుఁ దెలియ నోలలాడక యున్నన్.

క. బెడిదమగు విరహవేదన
నడిగోగగ వీనిచేత బాధయు నయ్యెన్
వడి నోరు చుట్టుమీఁదను
నడరఁగ రోఁకంటిపోటు ననుచందమునన్.

క. అసియాడెడు నెన్నడుమును
నసివాడిన దేహలతయు వాడిన తెప్పల్
వెనలాలకించువీనులు
కసుగందిన నెమ్మనంబుఁ గదురగ నంతన్.

క. అలుగుచు నలుగుచు గలఁగుచు
నలికుంతము వాని బాధ నటువడుచుండెన్

పులిచేత చిక్కువడి మదిఁ
గొలుపక పొరలాడు జింకకొదమయుఁబోలెన్.

వ. ఇట్లు పుష్పసుగంధి వేగించుచుండె నంత నక్కడ సుశీలుండను జని మోహాంబుధి గనుం గొని మదనసేనయాడిన కర్ణకఠోర వాక్యంబు లించుకించుక సూచించిన నతండు నిట్టూర్పు నిగుడించి యిట్లనియె.

సీ. ఏనేల చదివితి నెలఁతీగబోఁడితోఁ
గవగూడి చదువొల్లఁ గడమలేక
చదువుదుఁగాకేమి జలజాస్య దానేల
నాతోడునీడయై నడవఁ దొడఁగె
నడచుఁగాకేమి నా నయనచకోరంబు
లిందుబింబాస్యపై నేలవ్రాలె
వ్రాలెఁ గాకేమి యావనితకు నాకును
హృదయంబు లవియేల నేకమయ్యె
అయ్యె నైనను గాకేమి యలమృగాక్షి
కకట, మోహప్రాయ మదియేలయాలముకొనియె,
నలముకొన్నను గాకేమి చెలియ నన్నుఁ
బాతకపుదైవ మిట్టుల పాయఁజేసె.

సీ. కాంచంగ గలదొకో కమలాయతాక్షిని
    గలలోననైనను గన్నులార
చేరంగఁ గలదొకో హంసేంద్రగామిని
    చనుదోయి యురమునఁ జేర్చుకొనుచుఁ
గ్రోలంగఁ గలదొకో [illegible]
    సుధరామృతమునప్ప లాస్యఁ దవిలి
భావింపఁగలదొకో భామాంగసంగమౌ
    ననమానరతికౌశలానుభవము
వినఁగఁగలదొక్కొ యొకనాఁడు వీనులారఁ
దరుణి మురువొప్ప శంభుగీతములు పాడ
[illegible] గలదొక్కొ యొకనాఁడు నెలఁతఁ గూర్మి
లీల మెఱయంగ పంకజకేళి [illegible].

సీ. అంగనమధురోక్తు లాలకించినఁగాని
    వీను లున్నఫలమాట వినఁగ లేయు
[illegible]దవిలాసంబు వీక్షింపనే కాని
    [illegible] [illegible]యుఁ
[illegible]కంటి తనువల్లిఁ గౌఁగిలింపక కాని
    తనువన్యకాంతల దాఁగునోయు

జలజాక్షి కెమ్మోవి చవి చూచినే కాని
జిహ్వ యన్యంబు రుచింపదోయుఁ
చిత్త మన్యంబుఁ గలనైనఁ జేరదోయుఁ
గోర్కు లన్యంబు లెవ్వియుఁ గోరదోయుఁ
దలఁపు లన్యంబు లెవ్వియుఁ దలఁపదోయుఁ
గలదకో సుమగంధిని గలయ నాకు.

క. వనిత నెడబాయఁజాలక
తనువున నిడుకొన్న శివుఁడు తా సర్వజ్ఞుం
డనయము నొందులతనువులు
తనవలెనే సేయకునికిఁ దగవా తనకున్.

గీ. పొందికిని నాకుఁ బొందులు వేఱునేస
ప్రాణములు వేఱుచేసెను బాపజాతి
బ్రహ్మ యిరువురి తనువులుఁ బ్రాణములును
నేకముగఁ జేయఁడాయె నింకేమి గలదు.

క. వేడుకఁ బుష్పసుగంధిని
గూడుండేనాళ్లవలెను గొనకొని యాత్మన్
గూడుకొనె నొక్కలెక్కను
నీడుగ నలతమ్మిచూలి యీ దివసంబుల్.

ఉ. చొక్కపు ముద్దునెమ్మొగము
  సోగమెఱుంగును నోరచూపులున్
 చక్కని గుబ్బచన్నులును
  జొవ్వగు నవరూప వైభవం
 బక్కట నామనోంబుజము
  నంటు సమస్తము నిండి యుండెనిం
 తెక్కువసేసున్నదో యపు న్నూ
  నెత్తురా, పుష్పసుగంధ, చెప్పవే.

గీ. కన్ను విచ్చిన పువు కాన్పింతు మనసునఁ
 గన్నమూయ నదాటుఁ గనంబడుంగా
 నట్టిఁ జక్కనిపెప్పు ప్రాణేశ్వరీ, యింత
 యింద్రజాలవిద్య యెటులఁగ నేర్చె.

సీ. నీముద్దుమాటలు నిరతంబు వినఁగోరి
  తవిలి నావీనులు తపము సేయు
 నీగుబ్బచన్నులు నెమ్మిఁ గౌఁగిటఁ జేర్పఁ
  దవిలి నాహృదయంబు తపము సేయుఁ
 జక్కనినీమోవిచవి యానఁగాఁగోరి
  తవిలి నానాలుక తపము సేయు

నీమోహనాకృతి నింపింపఁ జూపంగఁ
దవిలి నాకన్నులు తపము సేయు
నీవిలాసంబు నాచెవుల్విన్న నొప్పుకొల్పి
తలఁపుఁబల్కియు నినుఁగోరి తపము సేయుఁ
బ్రతిమాలుకొను బ్రాణమై పరగు నీవు
ఉవిద, నినుఁబాసి యెట్లుంగి నోర్చువాఁడ.

సీ. అంబుజాననవాగ్నికైన నోర్చనుగాని
యోర్వలేదు సతీవియోగమునకు
నబ్జారిరాహువునకైన నోర్చను గాని
యోర్వఁడు తారావియోగమునకు
హరుఁడు హాలాహలాగ్నికైన నోర్చనుగాని
యోర్వఁడు గౌరీవియోగమునకు
నభ్రంబు పిడుగునకైన నోర్చునుగాని
యోర్వలేదు తటిద్వియోగమునకు
నతనుఁ డీశ్వరునయనాగ్నికైన నోర్చుఁ
గాని యోర్వఁడు రతివియోగంబునకును
విశ్వభయదోగ్ర నిర్వక్ర విరహవహ్ని
నువిద నినుఁబాసి యెట్లుంగి నోర్చువాఁడ.

చ. ఒక్కని యుక్కుదక్క జా
బిల్లులు స్రుక్కఁ జకోరరాజియున్
స్నిక్క వియోగి యుక్క తెటి
నశుఁడు నిక్క మనోజు పంతముల్
వక్క ముదంబు కెక్కఁ గుసుమ
వంగులు చొక్కఁ దమంబు మక్కనా
చుక్కలరేఁడు వేఁడిమి నా
చూపెఁగదే వసిఁ బ్రాణనాయికా!

ఉ. హాలహాలంబు గ్రమ్మెనొ ను
దగ్రగతిఁ బొట్టెనో చండభానుఁ డా
భీలత నన్నిమూర్తులను
భీకరభంగిని గాయఁజొచ్చెనో
గాలుని తీవ్రహా ప్రళయ
కాలమహానలఁ మేఁగుదెంచెనో
ఓలిమిఁ జంద్రరోచు లిటు
లుండునె చూడ్కికిఁ బ్రాణనాయికా!

చ. ముదరినసాంద్రచంద్రికలు
మొత్తపుచంచుపుటంబులందదీ

గుదిలిచి చించి చీఱ కముఁ
　　గ్రొవ్విన పెన్నిగుజ్జు ముక్కునన్
ముదితల కందియిచ్చుచుఁ బ్రి
　　మోదము నొందెడు నాచకోరముల్
కదిసిన సిగ్గుకన్నులవి
　　కానము దోఁచెను బ్రాణనాయికా!

ఉ. వాలికలై మనోజభవు
　　వాలికలై సరసాలిచారు దృ
క్కేలికలై చకోరముల
　　కేలికలై కమలాంబిహాళ్లకో
న్మాలికలై సుగంధవన
　　మాలికలైన భవన్మనోజ్ఞ దృ
గ్జాలికలీనఁ జేసి మది
　　జాలిఁక మాన్పుము ప్రాణనాయికా!

ఉ. ఇక్కిలి దక్కి నిక్కి మెఱుఁ
　　గెక్కి మొగెక్కి బిగెక్కి మిక్కిలిన్
గ్రిక్కిరి సౌక్కమానమయి
　　గ్రిక్కినఁ బక్కున విచ్చునో యనన్

ఎక్కటికి యుక్కుమీఱ తెగు
    బింకపుసిచనుదోయి మాటునన్
చిక్కిన నేమొకాని మఱి
    చేఁ బహాటాదికఁ బ్రాణనాయికా!

ఉ. సార వికేమి నేద నా కకటా!
    నీఁడె మనోభవుఁ డేగుదెంచె వి
స్ఫురదళిశింజనవికచ
    సూనశిలీకధనుఃపికాసలి
వరకలకంఠకాహళర
    నస్ఫుటకంపిత భూమ్యవస్థవ
శ్యసుఁడగుచున్ బ్రతాపమున
    నల్పెడిదేమికఁ బ్రాణనాయికా!

సీ. ఎక్కడ నేదరింతు నీక
    నేవగఁ బట్టెదుఁ బ్రాణవాయువుల్
చిక్కితి మన్మథాగ్నిఁ గమఁ
    జేసెడి దేమికఁ గంధకంఠి, యో
చక్కనికీరవాణి, జల
    జాతవిలోచన, పుష్పగంధి యో

చక్కఁబడియున్న దాసినని
జంబుగ నా కెఱుంగంగఁ జెప్పవే.

ఉ. సన్నుతఁ బాయఁజాలవొక
నాఁటికిఁ గంటికి ఱెప్పకైవడిన్
గ్రన్ననఁ గప్పుకొందు విరి
కంతుని బారిని దూరఁ జిక్కుటకున్
సన్న మొలంగి మున్న రతిఁ
జల్లనితీయని ముద్దుఁగూరఁగ నిం
కన్నఁడు నాకు నిచ్చెదు మ్రొ
గేఁకురా, పుష్పసుగంధి, చెప్పవే.

వ. అని విరహావేదనం గాఁగిలి పొగిలి మున్న పుష్ప
సుగంధియు దానుం గూడియుండెడు నుద్యా
నవనంబులోపలికి నరిగి యిట్లనియె.

సీ. హరిణంబ, కానవే హరిణాయతాక్షిని
మధుపంబ, కానవే మధుపవేణి
హంసంబ, కానవే హంసేంద్రగామినిన్
బులినంబ, కానవే పులినజఘనఁ
గలకంఠ, కానవే కలకంఠకంఠిని
కిసలయ, కానవే కిసలయోష్ఠి

నవలత, కాననే నవలతాంగిన్వాని
    కీరంబు, కాననే కీరవాణిఁ
గాననే రంభ, రంభానిభోరుయుగళఁ
చక్రవాకంబు, కాననే చక్రకుచనుఁ
పుష్పవనవాటి, కాననే పుష్పగంధిఁ
జందురుఁడ, కాననే పూర్ణచంద్రముఖిని.

గీ. విను సుధాకరుఁడవు విషము మేలు కురిసెదు
    చందమామా నీకిది చందమామా,
శీతాంశుఁడను పేరు చెఱిచి నిప్పులు గ్రక్క
    జందమామా నీకిది చందమామా
కువలయాప్తుఁడవయ్యుఁ దవిలి పాంథుల నేఁపఁ
    జందమామా నీకిది చందమామా
శివునకు నవతంసమవు మఱుఁగూడంగఁ
    జందమామా నీకిది చందమామా
విరహులను బ్రోచుదాతవు వినుము నీవు
సుద్దములు బద్దములు గావు సుద్దులెల్ల
పక్షిణీకళలందుఁ బ్రోడవైనట్టి నీకుఁ
జందమామా హింసగావింపఁ జందమామా.

క. అచ్చిన ప్రియసతిఁ బాసియు
మెచ్చుచునున్నట్టి నాకు నేఁడిమిఁ జూడన్
వచ్చిన చోటికి వచ్చెదు
నిచ్చో ఫలమేమి నకు నిందుఁడె యనుచున్.

వ. అని మలహణుండు సంభ్రావేశంబున;

క. కలయంగఁ గలుగు భాగ్యము
కలుగుట దుర్లభము నాఁడుఁ గ్రొన్నెలవిన్
గలసినయంతయ చేటా
పొందుక నీమాటలైన విన్నం జాలున్.

వ. అనుచు మదనోన్మాదంబున మలహణుండు "కామాంధో ఽపి న పశ్యతి" యనియెడుగా గావునఁ దనప్రియురాలిం దలంచుకొని పుష్ప సుగంధియున్న మేడ సమీపంబునకుఁ జనుదెంచి నిలిచి నాయికమాట లాలకించుచుండె. అంత నప్పొలంతియు మలహణుం దలంచి యంతఃపరితాపంబు వారింప నుపాయంబు లేక యెంతయు.

సీ. ప్రేమతోఁ బ్రియుఁడు చెప్పినగీతము ల్వాడి
యడరి దగ్గఱిక్కపడి నిలుచును
సోమార్థధరుమీఁద మూర్ణికల్ చదువుచు
హా ప్రాణనాయక, యని తలంచు
జంత్రింబు చూపుచు జాగులే వల్లభ,
నినుఁబోలు నెవ్వఁడు నెనయ రనుచుఁ
దానమానములకుఁ దలఁచూఁచి మలహాణ,
యెఱుఁగుదుగా నీవు నించుకనును
సుదతి ప్రాణేశు లోచూడ్కిఁ జూచి పొక్కి
బయలుఁ గౌగిటఁ నిఱియించుఁ బరవశమున
నధరసుధఁ గ్రోఁగి పోవంగఁ గుంగి కలఁగి
యెందు నున్నాఁడవో నన్ను నిచట నొంటి
డించఁదగవౌనె ప్రాణేశ, యంచు వగచు.

సీ. అతనిసుద్దులు ప్రేమ నందంద తలపెట్టు
నతఁడు దిద్దినచిల్క నడుగు మాట
లతఁడు చెప్పిన కత లర్మిలి వచియించు
నతనికైవడిఁ బాట లడరిపాడు
నతఁ డాడుసరసోక్తు లల్లనఁ బచరించు
నతనిగుణంబులె యభినుతించు

నతని గూడాడిన యవ్వేళలే మునుప
నతనిభావమె తన మాత్మనిలుచు
నతఁడు దానును ముట్టిన యట్టిమాటలు
ముట్టి తలఁపూచి మనుఁదానె తిట్టుకొనును మఱి
జెలఁగి నాఁకఁడు దానును గలయు భావ
మంత భావించి యింకను, బెనఁగి కొనును.

సీ. వెలఁది నిట్టూర్పులు వలికెఁ బ్రేమపనిక
పూబంతిమీఁద నేర్పు నపహాసు
గుత్తుకుచఁ గన్నెమి కొంకరులు గ్రమ్మఁగ
నలుసు పోఁకెనదని పాలిమి పూడుచుఁ
దనువల్లి కాఁకఁ గ్రాఁగినపాన్పు క్రొవ్విరుల్
కనుపడనీయక పనుకఁ బ్రోయు
వదలని తాపాగ్ని నవిచెల్లు మనుబట్ట
పొరిఁబోరిఁ ద్రిప్పఁ గప్పురపుసురటి
ప్రాణవిభు నాత్మ భావించుఁ బలవరించు
వెలికిఁ జను నింపునన్నాఁ నేఁడికంత
నులికి లోఁజను నందును నుండలేక
పొగిలి వగఁబొంది మదిఁగుంది పుష్పగంధి.

క. ఇందునిపై నొంపె లుడుకఁ
గుందమును వెలి లోన మాడుకొనుపులపూఁదఁ
ఎందు సహింపదు దైవము
ముందఱనుయి వెనుక నుండ నొగిసినుట న్యాన్.

క. ఈవేళ మత్ప్రియుండగు
జీవితపతి మోముఁజూడఁ జేకుఱ నేరిఁ
దైవంబు కరుణ నాపై
నేవిధమునఁ జూలఁగల్గు నాలుఁగఁగ నిచ్చున్.

గీ. చంద్రకాంతపు గిండి వాసనజలంబుఁ
గొనుము నాకటి కసు వెంచి కువలయాక్షి
వెడఁదకన్నులుఁ బెదవులుఁ దడుపుకొనుచు
నుమ్మలిక నొప్పఁ బుక్కిలించుమియుటయును.

గీ. దద్దరముచేత నాచులోఁ దమ్మివిరిని
నున్న నెలతేఁటిపైఁ దేనె యునికినట్లు
మలహాణునిమీఁదఁ బడియె నాజలకణములు
మదనసంతాపవహ్నికి మాఱుదోఁప.

వ. అప్పుడు మలహాణుండు శివస్మరణంబు సేసి
తనలో నిట్లనియె.

క. కన్నప పుక్కిటివిటుల్
గన్నప కీర్తుల్ భాసెఁ గటకట, నేఁడీ
కన్నియ యధరామృతమును
గ్రన్ననఁగాఁ గవయుకతన గారేశునకున్.

గీ. అనిన పలుకు చెవ్విఁ నాలించి ప్రాణేశుఁ
డాట మొఱఁగి యియ్య నతనిఁగదిసి
యెట్టు వచ్చి తిచటి కీవేళ యనుచును
ముదము భయము మదిని ముడివడంగ.

గీ. బిగియఁ గౌఁగిలించి బింబాధరము చవు
లిచ్చి యిచ్చి క్రోలి యిచ్చ నగచి
ప్రాణనాథ, నీకుఁ బాఁపము యొక్కఁడ
విట్టు లరుగుదెంచు టొఱఁగి మఱియు.

సీ. గ్రక్కునఁ దలవరుల్ గని పట్టుకొనిరేని
నరయ నాదోస మెవ్వరికిఁ దగులుఁ
బఱతేర వచ్చుటఁ బాము దే లంటిన
నాహత్య యెవ్వరి కతిశయిల్లు
మీతల్లిదండ్రు లోమియుఁ బుత్రశోకాగ్నిఁ
గన నది యెవ్వరి కొని మునుంగుఁ

గొనలివార లొక్కంత యెఱింగిన
    నాడిక యెవ్వారి కతిశయిల్లు
నడుమ నవకార్యమేమైనఁ జూడమనేని
నట్టి కింకయు నెవ్వారిఁ జుట్టు కొనును
నెఱయ సకలంబుఁ దెలిసిన నిపుణమతివి
యకట పలుచుటఁ ప్రాణేశ, యర్హమగునె?

ఉ. నీచెల్వంబును నీవిలాసము మఱిన్
    నీ ధైర్యగాంభీర్యముల్
నీచాతుర్యము నీగుణాంకమహిమల్
    నీపెంపునుం జూడకే
ప్రాచుర్యంబును బోవనాడితివి యీ
    పాపంబు ప్రాణేశ, నా
కేచందంబునఁ బాసిపోవు సకలా
    మున్నే నిజన్మంబులన్.

వ. అని దుఃఖావేశంబునఁ బొగులుచు:

క. కడుఁ గాకలీస్వరంబున
విడువక యొయ్యొయ్యనవల వెక్కుచు నేడ్చెన్.

కడవలను ప్రమ్మరించిన
నమువునఁ గన్నీరు మేన వఱపై వాఱన్.

క. సూనశరవహ్నిఁ గ్రాఁగుచు
మేనంతయుఁ బలుకఁ బాఱి మిగులఁ గృశించెన్
నానోముఫలము లిట్టివి
ప్రాణేశ్వర, నిన్ను నేఁడు బాయుటఁ గదే.

సీ. కులటా నర్తనసంపుఁగులమున జన్మించి
చదుగులకును బుద్ధి చెప్పఁగాని
పుణ్యనిధివి నిన్నుఁ బొందెడు భాగ్యంబు
నాకి దైవమేల నాకు నిచ్చు?

క. వఱదం బడిపోయెడు సతి
కురవడియు నొన్నగులుమాన్ప నోపున తాన
త్తెఱఁగున వీరలచేఁ బడి
యుఱక నినుం బాసి నొగులు మంపెఁగవాసెన్.

క. వ్యాలీవిషదంష్ట్రాగ్ర
జ్వాలల నయిదోడులగుచు జనియించిన దు
శ్శీలలు వేశ్యామాతలు
నేలా పుట్టించె నజుఁడు నెఱుఁగఁడు సుమ్మీ!

సీ. గుఱ్ఱాల సూరగ కొండెగాఁ జేయును
    సవన్న నెంతయుఁ జూప నలుగుఁ
బెలుగాకులను గన్నఁ బ్రాణంబు లొసఁగును
    సినుఁ జూచి చేసియుఁ గనలిపడును
హీనుల కెంతయు హిత మాచరించును
    నిగ్గుల కన్నంతఁ బ్రోపు సేయు
కెమిగుం గన్నను శిరసావహించును
    నివారమన్నను విలువనిచ్చు
వినుమ యమలోక నీవేమి విన్నమాట
రాజు దండము మోము విరంతరంబు
కత్తి మలరంగ నిప్పను జయునట్టి
భాగ్య మున్నను దరిద్ర భాగ్య మనుము.

సీ. కడుముట్టఁ దల్లి చేఁ గసికోంత తా కాని
    యొకనాఁడు హాయిని నుండ లేదు
పొన్నిండ్లఁ బడిపంచఁ బొగులంగ నేకాని
    యొకనాఁడు నినుఁ గూడి యుండ లేదు
కరకరలును వట్టి కన్నెసాంగుల కాని
    యొకనాఁడు నుడు కారి యుండ లేదు

ఎవ్వరు విందురో యిది యన నేకాని
యొకనాఁడు నిశ్చింత నుండ లేదు
నీవు నాకయి యాహార నిద్ర లుడిగి
యుండు మన్నట్టి చోటనె యుండియుండి
చిక్కి నరమైతి వేమని చెప్పుదాన
నిట్టిదశకును మన కింక నేది తెరువు.

క. వచ్చెద నే నీ వెంటను
నెచ్చోటికైనఁ గొంచు నేఁగుము లేదా
యిచ్చట నేమట సేయుము
పచ్చనివిలుకాని బారిఁ బడఁజాలఁ జుమీ.

వ. అనుటయు మల్హణుం డిట్లనియె.

గీ. వెజ్జు బమ్మెరించువిధమున నాకును
బుద్ధి చెప్పి నీవు పోగులఁ దగునె
యాధి వెట్టె దరిగ రోఁకలిఁ దలఁజుట్టు
మనిన చందమయ్యె నంబుజాక్షి!

వ. అనుటయు నెట్టకేలకు ధైర్యంబుఁ దెచ్చుకొని
యరుణోదయంబునఁ ద్రిపురాంతకుని గుడికి
నృత్యంబు సలుప నేను వచ్చెద నచ్చట నుండు

మని నీవును నేనును దానికిఁ దగిన తెఱంగు
చూచుకొందమని మలహాణు నంపి తానును
బ్రహ్మర సచ్చినహ నటుచున్న యవైవ్యాస్యం
డును.

గీ. కౌఁగిలింపలేదు కనువేయఁగ గమ్మోవి
 యానలేదు రతికిఁ బూనలేదు
సుదతివలన నట్టెసుద్దులు దోద్దలు
చేతులు గీతులుఁ జాలఁగాని యనుచు.

క. స్వామిఁ దల్పుగడియ పెట్టుకొ
శిథిలాత్ముఁడు దాసితోడఁ జెనకుచునుండెన్
శ్రీధనోందినట్టి పెళ్ళికి
విధిమూడిన యొయ్యా తారె వదకన నైనన్.

వ. తల్లున్న యహైవ్యాస్యుని తెళప్రసం జూచి పోయి
చుఁ గవాటబంధనంబు సేయించి విలాసినిం
గావలిం బెట్టి కృతస్నాతయై వివిధభూషణ
భూషితాంగి యమ్యో నంత.

క. తారాగణపరివారము
తారాగిరిరాజువెంట దండుకుఁ బనుసన్

చిరికి దరహాసోయియు నగుచు
హారరంబై సొగసుజుక్క తోడ్పడుచు చూడిచెన్.

సీ. ఇంద్రు పదంబు గన్పైదడు యుష్మగోల్మినివెల్గి
కరగించు కోసపుముఖార బనంగ
నైరావతంబున నవికకాగంబున
బెట్టిన జేగురు పట్టినంగ
న.........................నిర్మించి యుంచిన
కరిముఖ్యపు సిందూర కరమనంగ
....
నుదయగిరిమీఁద నస్సరోయువతు లిడిన
నిద్దమైయొప్పు కుంకుమముద్ద యనఁగ
బ్రాగ్వధూమణి సొమ్ములు బరణియనఁగ
దరణి యుదయించు సుప్రభాసరణి మెఱయు.

వ. అంత మేళంబులవారితోఁ బుష్పసుగంధ
త్రిపురాంతకదేవుని సందకిఁజని నృత్యగీతవా
ద్యంబులు సలిపి పరిజనంబులం బదండని మా
హాత్మ్యం బెఱుంగుకొని గర్భద్వారంబున నిలిచి
యద్దేవునిం జూచి యిట్లనియె.

సీ. ముక్త్యంగతి భక్తుల ముంగిటిపెన్నిధి
చిత్తజవైరి సంజీవికరణి
పురవైర్యాలోకసంభావితంబు పధ్ధరిసాగు
బాలపింప్రస్తనంబు పరుసవేది
శ్రీపార్వతీశుండు చింతామణిశ్రే
కుండలికటకుండు కొంగుపసిఁడి
రుద్రుండు భక్తసరోహాణశైలంబు
ఖండేందుధారి బంగారుకొండ
యసమనేత్రుండు నింకని యమృతజలధి
కాలకంఠుండు చెరుస కల్పశాఖ
విశ్వనాథుండు మనపాలి వేల్పుటావు
తేఁపు నెప్పాదు కామితార్థములొసఁగ.

క. శతధృతిశతమఖముఖ్యుల
కతిదుర్లభుఁ డెన్నిచూడ ననవరతంబున్
మతిఁదలఁపఁగ సద్భక్తుల
కతిసులభుఁడు దేవదేవుఁ డభవుఁడు జగతిన్.

క. ఇల బాణమయూరాదుల
కలరె గోచరులు కవిత్వసుందును కాదా

నలనగు గవితాసత్త్వము
నలనంబడయంగరాని వస్తువు గలదే.

క. పరిమళములలోఁ గస్తురి
తరువులలోఁ జందనంబు దైవంబులలోఁ
బరమేశుఁడు విద్యలలో
నరయంగాఁ గవిత యెక్కుడగునని యార్యుల్.

క. మాటలె ధనములు మాటలు
మాటలె భువనైకముఖ్యమంత్రౌషధముల్
మాటలె ముక్తికి నెలవులు
మాటలు నేనఁగూర్చి చెప్ప మహిమదమ్మునన్.

సీ. ప్రకటింప మేకపెంట్రుక లింగమని కొల్వఁ
గోర్కు లీయఁడె కాటకోటనికిని
ప్రమదంబుతోడఁ గుంచము లింగమని కొల్వ
(?) గొల్లెయవానికి గోర్కు లీఁడె
లీలమై నతిచన్ను లింగమంచు భజింప
నొడయనంబికి నీఁడె యడుగు కోర్కి
తమకంబునను సైకతము లింగమని కొల్వ
నిచ్చఁగోరిక లీఁడె యింద్రజునకు

నిమిషమాత్రంబు శివునిపై నిలుపుదృష్టి
కొంచు లితరంబులైనను దగులనీకు
ఖండదళుకాంతిగోత్రజ్ఞము మెఱుఁగుఁగవిత
చెప్ప సర్వేశు సన్నిధినెయ్యు మనిస.

కం. తరుణీ, నామన సెంతయు
సరయుఁగ నిమిషంబుఁ దగిలి యన్యంబులపై
సరినిముసమైన నిల్వదు
వెఱ వెవ్వ్యాదయనిఁ బలికె వెంకనుకమఱియున్.

కం. వినుఁగిన వీపున నానుక
వినుఁ బాయక పొగిలించి సేనుండుద ని
వెనుకను నిశ్చల మతివై
కొనియాడుము శంభుఁ గోర్కె కొనసాగంగాన్.

చ. అటువలె నుంటివేని జల
జానన, నేనును నాదిభోగిరా
ట్కటకు సుమాకళత్రు శివ
కంధరు సన్నుతి చేసి నిదా ముం
దట నట మెచ్చు చేకొనియ
దర్ విను నావుడు నింతి యట్ల కొఁ

గిటుఁ గదియుంచు భక్తుఁ బ్రో
    కించు శివుఁ నుతి యుంచు నాతఁడున్.

చ. శరదిందుచంద్ర క్రొవ్విరుల
    తావికిఁ జొక్కిన తేఁటి యట్ల శం
కరుఁ డిలఁ జేటియో యనుచుఁ
    గామిని దెల్పుట కంధి క (?)
స్ఫురనిభకంధరాయ సుర
    పూజితపాదసరోరుహాయ స్మా
స్కరశశిలోచనాయ పుర
    సంహరణాయ నమోనమో యనన్.

సీ. జడముడి దోలఁ కాడు జాహ్నవీనదితోడ
    మే సగమున నున్న మలఁతతోడ
ప్రక్కలఁ బ్రణుతించు ప్రమథవర్గముతోడ
    జయవెట్టు దేవతాసమితితోడ
ఱగడు బ్రహ్మలపునుకపేరుతోడ
    నటన మిన్నందను నందితోడ
గాలిచే నల్లనఁ గదలుసొమ్ములతోడఁ
    బులితోలుపట్టు దువ్వలువతోడఁ

బాలుపుమిగిలిన వలపు విభూతితోడ
మహిమ దళుకొత్తు రుద్రాక్షమాలలతోడఁ
గ్రమ్మునొదలు చంద్రఖండమ్ముతోడ
నమరి సర్వేశ్వరుండు ప్రత్యక్షమయ్యె.

క. మెచ్చితి మంహాణ, కోరిక
యిచ్చెద నేమైన నడుగు మిహాపరములలో
నిచ్చకు వచ్చిన విశ్వాసు
వచ్చిన నెచ్చెలివి నీవు నా కెన్నంగన్.

వ. అనుటయుఁ గనకపుని ప్రణామంబు లాచరించి యిట్లనియె:

సీ. పూజింతుఁ బుంగవపుంగవ కేతను
నర్చింతు మారుతాహారహారు
వర్ణింతు నాత్మీయ వామాంగ వామాంగు
భజియింతు నిర్జిత బాణబాణు
వినుతింతు శరశుభ్ర విగ్రహవిగ్రహు
భావింతు శతకోటి భానుభాను
నుతియింతుఁ బదపద్మనత జంభభంజను
మది సంస్మరింపుదు మారమారు

నంతకాంతకు నేప్రొద్దు నాశ్రయింతుఁ
గరము వేడ్క నుపాసింతు శరధిశరధి
లీల సేవింతు హరినీలనీలకంఠు
నెలమి నినుఁ గొల్తు భువనత్రయీశు నీశు.

క. భేశ వృషభేశ కాశా
కాశధునీసుప్రకాశ గౌరాంగునకున్
కేశవనుతునకు నంబర
కేశునకును శరణు నీకు గిరిజాధీశా!

క. పాటలపాటలమకుటుని
శాటునకున్ గలుషజలధిజంఝాటునకున్
శాటీకృతమదకరటిని
శాటననవచర్మునకును శరణము నీకున్.

క. ఖండశశిఖండమౌళికి
నండజకేతనముదాంచ జాండావళికిన్ (?)
కుండలిపరివృతవిలస
త్కుండలికిని శరణు నిఖిలగురునకు నీకున్

క. ఈపుష్పగంధిఁ గామక
మేప్రొద్దును ప్రమథవరుల నీక్షింపుచు ని

శ్రీపాదపంకజంబుల
నేపారఁగఁ గొల్చుభాగ్య మీవే నాకున్.

వ. అనుటయు నద్దేవదేవుం డతనిం గారవించి యభీష్టంబు లొసంగి తజ్జనకజనయిత్రులకుఁ బుష్పగంధి జననికిఁ గేలికీరంబునకుఁ గైవల్యం బొసంగి యీశచ్చరిత్రంబు విన్నవారలకు భోగ మోక్షప్రార్థంబులు గలుగం జేయుమఁ బార్వతీ సమేతుండై పరమేశ్వరుండు ప్రమథగణం బులు గొలువ రజతాచలంబున కేఁగి వినో దించుచునుండె నంత:

క. ఈమాహాణచారిత్రముఁ
బ్రేమంబున వ్రాయఁజదువఁ బేర్కొనమనుజుల్
కామితసుపుత్రపాత్ర
శ్రీమహిమైశ్వర్యములను జెలఁగుదు రర్థిన్.

ఉ. మందరధీర ధీరకవి
మానితనిర్మలకీర్తిమల్లికా
సుందరకంద, కందళిత
శుద్ధమనఃకృతపార్వతీశ పై

నందనపూజనస్తవజ
నస్తవనీయుదయాకులాశయా
స్పందితదివ్యముఖ్యగుణ
బంధుర బంధురమావిధాయకా.

క. రామామాత్యకుమారక
సోమాంబాగర్భసింధుసురుచిరసోమా
రామాజనమానసగతి
కామాధవ విస్మయాంచితకాంప్రాశా!

మాలిని. శరధినిభగభీరా శత్రుగర్వాపహారా
నిరుపమగుణహారా నీతిమార్గప్రచారా
పరిజనపరిచారా బంధురశ్రీవిహారా
సురగిరివరధీరా సోమమాంబాకుమారా.

గద్యము

ఇది శ్రీమత్సకలసుకవిమిత్ర సోమయామా
త్యపుత్త్ర సరసకవితాధుర్య మొజ్జయనార్య
ప్రణీతం బైన మలహణచరిత్రం బను మహా
ప్రబంధంబునందు సర్వంబును ద్వితీయా
శ్వాసము.
